ఆంధ్రపత్రిక దినపత్రిక
చందా రేట్లు
డిటాచ్డ్ — 0—25 పైసలు

	మెయిల్డ్	రిజిస్టర్డ్
సంవత్సరానికు —	రు. 88—00	95—20
ఆరుమాసములకు—	రు. 44—00	47—60
3 మాసములకు—	రు. 22—50	24—30
1 మాసమునకు—	రు. 7—50	—

ఉదయం

విజయవాడ
గురువారం
5—6—1975
THE ANDHRAPATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 62
సంచిక : 64
పుటలు : 6
వెల : 25 పైసలు

ఉబ్బస నివారిణ హైదరాబాదు చేరుమందు
బుధవారం ప్రయోగము 8—6—75 తేదీనుండి 9—6—75 సాయంత్రము 8 గంటలవరకు 1. విజయవాడ హోటల్ నవరుచి ఆర్.టి.సి. బస్టాండు ఎదుట. 2. గుంటూరు న్యూ శాంతిభవన్, రాజా సినిమా ఎదుట. 3. రాజమండ్రి దాసరి అండ్ హోమ్ రాజారావు మనోహర లోడ్జింగ్స్, డాక్టర్ వి.కె.వి. వారిద్వారా హైదరాబాదు గోరక్షుంచు ఇబ్బందులు.
Dr. S. K. వల్లి, R.A.M.P.
శివనూపిళ్ళ, కడప జిల్లా.

నెల్లూరు జిల్లా క్షామ నివారణకు ప్రాజెక్టులు: ముఖ్యమంత్రి హామీ



"ఏ విటి అప్పలస్వామీ! చెంచా నీళ్ళు కూడా దొరకని ఈ ఎండాకాలంలో కూడా నీళ్ల పాలే పోస్తున్నావ్. ఆ నీళ్ళు ఎక్కడ సంపాదిస్తున్నావో కొంచెం చెప్పబాబూ మేమూ తెచ్చుకుంటాం!"

(స్వకీయ నివేదిక)

నెల్లూరు, జూన్ 4: నెల్లూరు కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో జరిగిన సభలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తూ, నెల్లూరు జిల్లా కరువు కాటకాల నుంచి విముక్తి కావాలని సోమశిల, గండి పెరుమాళ్ళ ప్రాజెక్టులను, ప్రభుత్వం చేపట్టాలని అన్నారు.

ఒకే భాష మాట్లాడే తెలుగు ప్రజలు నెల్లూరు గౌరవంతో తులతూగవలెనన్నారు. ప్రభుత్వ యంత్రాంగం తెలుగులోనే నడుపవలెనని ఉద్దేశ్యంతో బృహత్కార్యక్రమం చేపట్టారు. భారతదేశంలో ఇంగ్లీషుభాష లక్షువారు తెలుగు రెండవది. తెలుగుభాష అభివృద్ధికి చాటుటలో తెలుగు మహాసభలు జరిపారు.

హరిజనులు, గిరిజనులకు ఒక కార్పొరేషన్ నెలకొల్పుచున్నామని శ్రీ వెంగళరావు అన్నారు.

దేశంలో అభివృద్ధి నిరోధక శక్తులు ఉన్నాయి. ప్రజలు అప్రమత్తతలో ఉండి వారిని దెబ్బ కొట్టవలెనన్నారు.

చిన్న నీటి పనుల మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి మాట్లాడుతూ నెల్లూరుజిల్లాలో 63 చిన్న తరహా నీటి పనుల అభివృద్ధి పనులు ప్రభుత్వం చేపట్టినదని అన్నారు.

దీనివల్ల 36 వేల ఎకరాలు సాగులోకి వస్తుందని వీటిని 1977 నాటికి పూర్తి చేయుగలరని చెప్పారు.

మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రపతి పరిపాలనలో మన రాష్ట్రం అదాయం 90 కోట్ల రూపాయల మేరకు నష్టపోయిందన్నారు. ఇప్పుడు 190 కోట్ల మేరకు మన ఆర్థిక స్థోమత పెంచుకున్నాము. కేంద్రం మనకు యిచ్చేది రు. 40 కోట్లు మాత్రమే కనుక మన ఆర్థిక వనరుల పెంపొందించుకొనవలసి ఉన్నదన్నారు. కనుపూరు కాలువకు 10 లక్షలు మంజూరు చేశారు. మరల 40 లక్షలు రూపాయలు ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించి త్వరలో ఈ కాలువ పని పూర్తి చేస్తారని అన్నారు.

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి శ్రీ నల్లపనేనిరామయ్యుడు మాట్లాడుతూ మునిసిపల్ ఆదాయమును సక్రమంగా వాడుకోవలెనని ఆదాయం పెరుగుదలకు ప్రజలు సహకరించవలెనని కోరారు.

కనుపూరు కాలువ రైతులకు హామీ

కనుపూరుకాలువ పనిని కొనసాగించేందుకు ఇదివరకే దాదాపు రు. 70 లక్షలు మంజూరు చేయుడమైనదని, దీనిని పూర్తి చేయుడానికి అవసరమైన నిధులను సమకూర్చడం జరుగుతుందని ముఖ్య మంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న అప్పర్యు గేటువద్ద ఏర్పాటైన రైతుల మహా సభలో హామీ ఇచ్చారు. ఈ పథకంప్రయోజనాలను 1977 జూన్‌మాస నుంచి రైతులు పొందగలరని కూడా ఆయన అన్నారు.

కనుపూరు కాలువ నెల్లూరు జిల్లాలో ఒక మధ్య తరహా నీటి పారుదల ప్రాజెక్టు. దీనికి 1961 లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య శంకుస్థాపన జరిపారు. నిర్మాణం పూర్తి అయిన తరువాత ఈ పథకంవల్ల దాదాపు 76 వేల ఎకరాల భూమికి నీటిపారుదల సదుపాయాలు అభిస్తాయి.

ముఖ్యమంత్రి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, వ్యవసాయోత్పత్తిని అధికం చేసేందుకు రాష్ట్రంలోని నీటిపారుదల వనరుల సద్వినియోగం పూర్తిగా వినియోగంలోకి తీసుకురావడం ప్రభుత్వ అభిమతమన్నారు. రు. 10 లక్షలు ఖర్చుతో కనుపూరు కాలువను కండ్లేరు గ్రామంవరకు పొడిగించాలని రైతులు చేసిన విజ్ఞప్తిని ప్రస్తావించి, దానిని సాధ్యభూతితో పరిశీలించగలమని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

సభకు చిన్ననీటి వనరుల శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. మధ్య తరహానీటి పారుదల శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు ప్రసంగిస్తూ, అభ్యుదయ చర్యలను విజయవంతంగా అమలు చేయుడంలో ప్రభుత్వంలో పూర్వకంగా సహకరించవలసినంత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతకు వెంకటాచలం సమితి ఉపాధ్యక్షుడు శ్రీ వెంచు కృష్ణయ్య ముఖ్యమంత్రికి, ఇతర మంత్రులకు అంతకు మునుపు స్వాగతం పత్రాలు సమర్పించారు. నెల్లూరు సర్పంచ్ శ్రీ వి. వి. శేషారెడ్డి వందన సమర్పణ చేశారు.

అంతకు ముఖ్యమంత్రి వెంకటాచలంలో కనుపూరు కాలువ రైతులసభలో ప్రసంగించారు. కాగా నిన్న సభాపతి శ్రీ రేపాల దశరథరామిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. సభలో అధ్యక్షుడు శ్రీ లామిరెడ్డి దశరథరామిరెడ్డి స్వాగతం చెప్పారు.

అంతకు ముందు శ్రీ వెంగళరావు మనుబోలు గ్రామంలో ఏర్పాటైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ మిగిలిపోయిన చిన్న నీటి పనుల పనుల్ని ఇటు రెండు మూడు ఏళ్లలో పూర్తి చేయుడం జరుగుతుందన్నారు.



స్త్రీ పురుష కార్మికులకు సమాన వేతనం: పార్లమెంటు వచ్చే సమావేశంలో బిల్లు

న్యూఢిల్లీ, జూన్ 4: పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాల చట్టం కింద కు వచ్చే పురుషులు, స్త్రీ కార్మికులకు ఒకే రకం పనిచేసే వారికి ఒకే వేతనం ఇవ్వడానికి ఉద్దేశించిన కేంద్ర శాసనం పార్లమెంటు వర్షాకాలసమావేశంలో ప్రవేశ పెట్టబడగలదని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నేడిక్కడ పత్రికా నిలేఖరులకు చెప్పారు.

ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలోని సంస్థలలో స్త్రీ, పురుషులకు సమానమైన ఉపాధి అవకాశాలు కల్పించడానికి కూడా ఈ బిల్లు ఉద్దేశించబడింది.

కేంద్ర మంత్రివర్గం మొన్న ఈ బిల్లుకు ఆమోదించినదనీ, అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా పార్లమెంటు వచ్చే తెలిపారు.

సమావేశంలో తీసికోబడిన ఈ బిల్లు ఆమోదించబడాలని ప్రభుత్వం వాంఛిస్తుందని శ్రీ రఘునాథరెడ్డి చెప్పారు.

స్త్రీ, పురుషులకు సమానవేతనాలు సమాన ఉద్యోగవకాశాలు పొందు ఇచ్చే రాజ్యాంగం ఆదేశిక సూత్రాన్ని అనుసరించి ఈ బిల్లు తెస్తున్నట్లు అయన తెలిపారు.

మొదట్లో పారిశ్రామిక వివాదాల చట్టం కింద వేతనాల చట్టం పరిధిలో కార్మికులకు ఈ శాసనం వర్తింపస్తుందని, క్రమేణా ఇతరులకు విస్తరింప చేయడం జరుగుతుందని అయన అన్నారు.

ఈ బిల్లు నిబంధనలు అమలు జరిపేందుకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సలహా సంఘాలు ఏర్పాటు చేస్తాయని అయన తెలిపారు.

ప్రకాశం, నల్లగొండ జిల్లాలలో ఫ్లోరిన్‌వల్ల కొత్త వ్యాధి బెడద

న్యూఢిల్లీ, జూన్ 4: త్రాగే నీటిలో ఫ్లోరైడ్ మితిగా వుండటమనే సమస్య ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలలో ఇప్పుడు ఒక కొత్త బెడదను తెచ్చిపెట్టింది.

రాష్ట్రంలో ఫ్లోరైడ్ కుషింగ్ ప్రాంతాలలో "జపువలం" అనే ఒక కొత్త రకం వ్యాధి కనిపిస్తున్నట్లు హైదరాబాదులోని జాతీయ పౌష్టికాహార సంస్థకు చెందిన డాక్టర్ కె. ఎ. వి. ఆర్. కృష్ణ కూడా తెల్పారు.

ఈ వ్యాధి మనిషిని కుంటివాణ్ణి చేస్తుంది. వ్యాధిగ్రస్తుని కాళ్ళు: మోకాళ్ళు మెలికలు తిరిగిపోతాయి. కాళ్ళు "ఎ" లేదా "ఎక్స్" (ఇంగ్లీషు అక్షరాలు) ఆకారం పొంది, నడవటం అసాధ్యమై పోతుంది.

ప్రకాశంజిల్లాలోని 80 గ్రామాలలోనూ, నల్లగొండ జిల్లాలోని 40 గ్రామాలలోనూ ఈ వ్యాధి సోకినట్లు జాతీయ పౌష్టిక ఆహార సంస్థ ఇటీవల జరిపిన సర్వేవల్ల తెలిసింది. కొన్ని గ్రామాలలో ఈ వ్యాధి సోకినవారు జనాభాలో 17 శాతంవరకు ఉన్నారని భారతీయ వైద్య పరిశోధన పత్రికలో ప్రచురించబడిన రిపోర్టు వారి నివేదిక తెల్పింది.

ప్రస్తుతం వ్యవసాయాధారాలకు నీరు సరఫరా చేస్తున్న నాగార్జునసాగర్ కాలువలద్వారా, ఆ కాలువలకు లంకబాయిలో ఉన్న ఫ్లోరైడ్ కలిపిత గ్రామాలకు మంచినీరు కూడా సరఫరా చేయాలని ఆయన సిఫార్సు చేశారు.

గ్రామాలలోని బావులలో నీటికంటే తక్కువ ఫ్లోరిన్ కల కాలువనీటిని గ్రామీణులు త్రాగినట్లయితే ఈ వ్యాధి వ్యాప్తి కొంత తగ్గుతుందని పౌష్టిక ఆహార సంస్థ తెల్పింది.

పోలీసులతో నేరస్థుల ముఠా సంఘర్షణ: కాల్పుల్లో ఒకని మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 4: ఖమ్మం జిల్లా మధిర తాలూకా, సిరిపురం గ్రామంలో అనేక నేరాలలో సంబంధం వుందని చెప్పబడుతున్న నేరస్థుల ముఠాను పట్టుకోడానికి నిన్న సాయంత్రం అక్కడకు వెళ్లిన పోలీసులు ఆత్మరక్షణార్థం కాల్పులు జరపగా పాత్రోడు అనే బొగ్గాని చోరుడు మృతి చెందినట్లు నేడిక్కడ పోలీస్ ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం ద్వారా తెలుస్తోంది.

సాయుధులైన నేరస్థులు పోలీసులపై రాళ్ళు రువ్వారు. మహ్మద్ ఇక్బాల్ అనే పోలీస్ కానిస్టేబిల్ పాత్రోడును పట్టుకోడానికి యత్నించగా అతనిని నిందితులు పడవేశారు. పాత్రోడు రివాల్వర్ ఇక్బాల్‌ను బెల్లెముతో గాయపరచాడు. కానిస్టేబిల్ ఇప్పుడు మధిర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

పోలీసులు కాల్పులు జరిపేసరికి పాత్రోడు గాయపడ్డాడు. మిగిలిన నిందితులు ఏలాయనం చిత్తగించారు. గాయపడిన పాత్రోడుని ఖమ్మం ఆసుపత్రికి తీసుకు వస్తుండగా వైశ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అతడు మృతి చెందాడు.

సిరిపురంలోని నేరస్థుల ముఠాకు ఖమ్మం కృష్ణా, నల్గొండ జిల్లాలలో అనేక నేరాలతో సంబంధం వున్నట్టు అనుమానించబడుతున్నది. వారిని పట్టుకోడానికి మధిర పోలీస్ ఇన్‌స్పెక్టర్ నాయకత్వాన ఒక పోలీస్ బృందం ఆ గ్రామానికి వెళ్లింది. పోలీసులు చూడగానే, నేరస్థులు పారిపోవడం ప్రారంభించారు. పోలీసులు తరుమగా ఆ నేరస్థుల ముఠా పోలీసు బృందంపై రాళ్ళు రువ్వింది.

కనుపూరు కాలువ రైతులకు హామీ

కనుపూరుకాలువ పనిని కొనసాగించేందుకు ఇదివరకే దాదాపు రు. 70 లక్షలు మంజూరు చేయుడమైనదని, దీనిని పూర్తి చేయుడానికి అవసరమైన నిధులను సమకూర్చడం జరుగుతుందని ముఖ్య మంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న అప్పర్యు గేటువద్ద ఏర్పాటైన రైతుల మహా సభలో హామీ ఇచ్చారు. ఈ పథకంప్రయోజనాలను 1977 జూన్‌మాస నుంచి రైతులు పొందగలరని కూడా అయన అన్నారు.

కనుపూరు కాలువ నెల్లూరు జిల్లాలో ఒక మధ్య తరహా నీటి పారుదల ప్రాజెక్టు. దీనికి 1961 లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య శంకుస్థాపన జరిపారు. నిర్మాణం పూర్తి అయిన తరువాత ఈ పథకంవల్ల దాదాపు 76 వేల ఎకరాల భూమికి నీటిపారుదల సదుపాయాలు అభిస్తాయి.

ముఖ్యమంత్రి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, వ్యవసాయోత్పత్తిని అధికం చేసేందుకు రాష్ట్రంలోని నీటిపారుదల వనరుల సద్వినియోగం పూర్తిగా వినియోగంలోకి తీసుకురావడం ప్రభుత్వ అభిమతమన్నారు. రు. 10 లక్షలు ఖర్చుతో కనుపూరు కాలువను కండ్లేరు గ్రామంవరకు పొడిగించాలని రైతులు చేసిన విజ్ఞప్తిని ప్రస్తావించి, దానిని సాధ్యభూతితో పరిశీలించగలమని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

సభకు చిన్ననీటి వనరుల శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. మధ్య తరహానీటి పారుదల శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు ప్రసంగిస్తూ, అభ్యుదయ చర్యలను విజయవంతంగా అమలు చేయుడంలో ప్రభుత్వంలో పూర్వకంగా సహకరించవలసినంత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతకు వెంకటాచలం సమితి ఉపాధ్యక్షుడు శ్రీ వెంచు కృష్ణయ్య ముఖ్యమంత్రికి, ఇతర మంత్రులకు అంతకు మునుపు స్వాగతం పత్రాలు సమర్పించారు. నెల్లూరు సర్పంచ్ శ్రీ వి. వి. శేషారెడ్డి వందన సమర్పణ చేశారు.

అంతకు ముఖ్యమంత్రి వెంకటాచలంలో కనుపూరు కాలువ రైతులసభలో ప్రసంగించారు. కాగా నిన్న సభాపతి శ్రీ రేపాల దశరథరామిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. సభలో అధ్యక్షుడు శ్రీ లామిరెడ్డి దశరథరామిరెడ్డి స్వాగతం చెప్పారు.

అంతకు ముందు శ్రీ వెంగళరావు మనుబోలు గ్రామంలో ఏర్పాటైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ మిగిలిపోయిన చిన్న నీటి పనుల పనుల్ని ఇటు రెండు మూడు ఏళ్లలో పూర్తి చేయుడం జరుగుతుందన్నారు.

ధర్మవరం తాలూకాలో విప్లవ రచయిత మరో ఇద్దరి హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 4: అనంతపురం జిల్లా ధర్మవరం తాలూకా ఎగువపల్లి గ్రామ సమీపంలో మే 29 న గూండాలు భూస్వాములు కలిసి విప్లవ రచయిత కార్మికవర సభ్యుడు శ్రీ పరిటాల రాములు అతని సోదరుడు శ్రీ సుబ్బయ్యను, శ్రీ లింగయ్య అనే హరిజన యువకుని కాళ్ళు చంపి వేసినట్లు రాష్ట్ర పౌర హక్కుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంకటేశ్వర్లు నేడిక్కడ ప్రకటించారు.

ఒక వివాహానికి వెడుతుండగా శ్రీ పరిటాలు ప్రభృతులలో సహా సబువురిపై దాడి చేసినట్లు చరోక 11 మందికి కూడా దెబ్బలు తగిలినట్లు ఆ ప్రకటనలో వివరించారు.

గూండాలు 303 రకం రైఫిల్ యితర మారణాయుధాలు ఉపయోగించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. కార్మిక నాయకులను హత్య చేయడానికి భూస్వాములు గూండాలను వినియోగించాలని ఈ సంఘటనపై కేంద్ర వెనకబడిన తరగతుల శాఖ దర్యాప్తు చేయించాలని ఆయన కోరారు.

అక్రమ నిర్బంధం

పెదపల్లి జిల్లా రుద్రపట్నం వాస్తవ్యులు శ్రీ వర్తా ప్రభాకరెడ్డి, శ్రీ కుమ్మరి నారాయణ అనే వారిని పోలీసులు ఏప్రిల్ రెండవతేదీన అరెస్టు చేసి యింతవరకు కోర్టులో హాజరు పరచలేదని శ్రీ వెంకటేశ్వర్లు మరొక ప్రకటనలో తెలియజేశారు. వారిని వెంటనే కోర్టులో హాజరు పరచాలని కోరారు.

ఎలాంటి ఒత్తిడివచ్చినా ప్రభుత్వం తన విధానాలు విడనాడదు: ప్రధాని ప్రకటన

గోధ్రా జూన్ 4: తమ ప్రభుత్వం అనుసరిస్తున్న దేశీయ, విదేశాంగ విధానాలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు గట్టిగా సమర్థిస్తూ, ఏ వైపునుంచి ఎలాంటి ఒత్తిడులు వచ్చినా, తాను ఆ విధానాలను విడనాడబోనని స్పష్టం చేశారు.

గోధ్రా, కపట్వాంజల పట్టణ బహిరంగ సభలలో ఉత్తేజంతో శ్రీమతి గాంధి మాట్లాడుతూ, దేశీయ పరిణామాలు, అంతర్జాతీయ పరిస్థితిపై తన అంచనాలు సరిఅయినవని బుజువు అయిందన్నారు.

భారత విదేశాంగ విధానం పట్ల ప్రపంచ మంతా హర్షించిందని మన దేశపు ప్రతిష్ఠ ఇనుమడించిందని అమె అన్నారు.

ప్రతిపక్షాల విధానాలు శ్రీమతి గాంధి విమర్శిస్తూ బంగ్లాదేశ్ సంక్షోభ సమయంలో తాను వారి సలహా వినివుంటే భారత విజయం సాధించి వుండేది కాదని, బంగ్లాదేశ్‌కు స్వతంత్రత లభించివుండేది కాదని అన్నారు.

చైనా, ఆసియా ప్రపంచం పట్ల కూడా వారి వైఖరి అలాంటిదేనని అమె అన్నారు.

జనతా ఫ్రంట్‌కు అనుబంధించిన యువ సంఘర్ష సమితి, "జనతాకర్యూ"కు సిలువు ఇచ్చినప్పటికీ, గోధ్రా సభకు 30 వేల మంది హాజరయ్యారు.

శ్రీమతి గాంధి గోధ్రాలో ప్రవేశించి నప్పుడు కొందరు రోడ్డు ప్రక్కన నిలబడి పెట్టిన నిలబడి కాంగ్రెస్ వ్యతిరేక నినాదాలు చేశారు.

గుజరాత్‌కు కొత్త ప్రమాదం

కాంటి, జూన్ 4: జనతాఫ్రంట్ రూపంలో గుజరాత్‌కు కొత్త ప్రమాదం ఏర్పడుతున్నదని ప్రధాని శ్రీమతి గాంధి హెచ్చరించారు. ఈ ఫ్రంట్‌లో ఒక సంఘం బాగుస్తాయి అని అమె చెప్పారు.

శ్రీమతి గాంధి ఇక్కడి, చుట్టూ వున్న ఎన్నికల సభలలో మాట్లాడుతూ, ఇప్పుడు సంస్థా కాంగ్రెస్‌లో ఉన్న లేదా పూర్వ సహచరులు స్వప్రయోజనాల్ని తీరు పట్ల విచారం వ్యక్తం చేశారు. సంస్థా కాంగ్రెస్ వాయులు గాంధీయ సిద్ధాంతాల పట్ల విశ్వాసాన్ని ప్రకటించారు. కాని ఆర్. ఎస్. ఎస్. లో సంబంధం వల్ల ఎన్నికల సభలలో పాల్గొంటున్నారు.

ప్రస్తుత మత తత్వ పార్టీ అయిన జన సంఘంలో ఆ పార్టీ చేతులు కలిపిందని ప్రధాని అన్నారు. ఈ విధంగా చేయడం వల్ల సంస్థా కాంగ్రెస్ నాయకులు తమ పార్టీని నాశనం చేసికొనదలిచారు, గుజరాత్‌కు ఒకప్పుడు ప్రమాదాన్ని తెచ్చిపెట్టారన్నారు.

శ్రీమతి గాంధి స్వాలంబి ఇచ్చిన వారిలో కాంగ్రెస్ సంస్థాధిపతి ఉన్నారు. అయిన వేదికపై కూడా కూర్చున్నారు.

బొగ్గాడేరా ఎన్నికల సభలో శ్రీమతి గాంధి జోక్యాలు తమ ప్రభుత్వ విధానాలు సమర్థించుకుంటారు. తాను ప్రవేశపెట్టిన మీసా, పాకిస్తాన్‌పట్ల మిత్రదేశ బంగ్లాదేశ్ సంక్షోభంలో మనం విజయాన్ని పొందినందుకు వల్లం కాదన్నారు.

చమురు పరపతి పెంపుకు ఒత్తిడి: భారత్, బంగ్లాదేశ్ శ్రీలంక నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 4: చమురుకు సంబంధించి ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయద్రవ్య నిధి సమకూర్చే పరపతి సదుపాయంలో వర్ధమాన దేశాలకు నాటాను పెంచాలని రేపటి నవే సంవత్సరంవరకు పొడిగించాలని పరపతి షరతులను సడలించాలని భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్ ఒత్తిడి చేయనున్నాయి.

ఈ మూడు దేశాల ఆర్థిక మంత్రులు నేడిక్కడ రెండు గంటలసేపు సంప్రదింపులు జరిపారు. వచ్చే వారం పారిస్‌లో జరగనున్న ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి యొక్క తాత్కాలిక, అభివృద్ధి సంఘాల సమావేశాల్లో స్థిరపడిన రాయితీ విధి సరళత్వం పట్ల వర్ధమాన దేశాలు, ముఖ్యంగా ఆసియా మూడు దేశాలు అవలంబించవలసిన వైఖరిని గురించి వారు ఏకగ్రీవంగా ఒక అభిప్రాయానికి వచ్చారు.

1974 లో చమురుధర పెంచబడిన నుండి ప్రపంచ బ్యాంకు ఈ సదుపాయాన్ని ప్రకటించింది. గత రెండు సంవత్సరాలు అమలులో వుంటుంది. ఈ సదుపాయం అభివృద్ధిచెందిన దేశాలకే చాలా ప్రయోజనం కల్గించింది. ఈ దేశాలు ఈ పరపతిలో దాదాపు అరశాతం వినియోగించుకున్నాయి.

రేపటితో సంవత్సరం పరపతి పై 7 శాతం వడ్డీ పున్నది. ఇది చాలా ఎక్కువ అని వర్ధమాన దేశాలు భావించాయి.

వర్ధమాన దేశాలు వాస్తవిక వనరుల బదలాయింపు, విధి కోటాలో వర్ధమాన దేశాలు వాటా పెంపు, ప్రపంచ ద్రవ్య వ్యవస్థలు బంగారం స్థానం మొదలయిన విషయాలపై దేశాలు కీలకమయిన నిర్ణయాలు పారిస్ సమావేశాల్లో ప్రస్తావనకు వస్తాయి.

కలకత్తాలో ట్యూబ్ రైల్వే నిర్మాణ పథకం

న్యూఢిల్లీ, జూన్ 4: కలకత్తాలో ట్యూబ్ రైల్వే నిర్మాణ పథకం అమలుకై ఉభయదేశాల సహకారం గురించి భారత, సోవియట్ యూనియన్‌లు సమగ్ర పత్రాలను అందజేసుకున్నాయి.

1966 లో కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ పథకం అమలుకు అవసరమైన సాంకేతిక సూచనాలను, పరికరాలను బయిగాన్ని రష్యా భరిస్తుంది. ఈ లెక్కాగారతదేశం 12 ఏళ్లలో చెల్లిస్తుంది.

బస్సు ప్రమాదంలో 6 గురు మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 4: హైదరాబాద్ జిల్లా ఇబ్రహీంపట్నం వద్ద నేటి ఉదయం 9—30 గంటలకు ఒక ప్రయాణీకుల బస్సు టైరు పేలి పల్టీ కొట్టడం వల్ల, 50 మంది ప్రయాణీకులు గాయపడగా, 6 గురు మృతి చెందినట్లు పోలీస్ ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం ద్వారా తెలుస్తోంది. ఈ ప్రమాదంలో 4 గురు అక్కడిక్కడే మరణించగా—ఇద్దరు గాయాలతో ఆస్పత్రిలో మరణించారు.

ఈ ప్రయివేట్ బస్సు హయత్‌నగర్ నుండి హైదరాబాద్ వస్తున్నది. పెరుగు సంఘ సమీపంలో టైరు పేలి బస్సు పల్టీ కొట్టి బోల్తాపడి, అనంతరం చెరువులోపడిపోయింది.

ఆత్మకూరు వద్ద వ్యాన్ ప్రమాదంలో హతులకు గాయాలు

విజయవాడ, జూన్ 4: నెల్లూరుజిల్లా గుండిపాలెం ప్రాంతానికి చెందిన పట్టకు వెడుతున్న వ్యక్తులు రోజువారీ పని ఒక వ్యాన్ ప్రమాదంలో గురి అయి, కనీసం ప్రాణనష్టాలు గురి అయ్యి, కొందరు గాయపడ్డారు. ఆత్మకూరు వద్ద కొండపాలెం లోపల ఈ ప్రమాదం జరిగింది.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శంకుస్థాపన చేయనున్న ఈ ప్రాజెక్టు పథకానికి హతులకు ఇచ్చిన వ్యాన్ తిరుగుతూ ఈ ప్రమాదం జరిగింది.

గాయపడినవారిలో ఎడుగు ఎక్స్‌ప్రెస్ ప్రధాన సంపాదకుడు, 'ఆంధ్రపత్రిక' ఎడిటర్ శ్రీ ఎం. సుబ్బారావు, విశాఖపట్నం జిల్లా శ్రీ కె. ఎ. కృష్ణయ్య ఉన్నారు. వెంటనే అక్కడ నుండి గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. వారి ఆరోగ్యం ప్రమాదకరంగా వున్నట్లు తెలుస్తోంది.

భారత సైనికదళ కొత్త ప్రధానాధికారి శ్రీ రయ్ నా

ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 4: విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 104.0 (పారన్‌హీట్) డిగ్రీలు.

నేటినుంచి సూయజ్ కాల్వ పునః ప్రారంభం

బాంబాయి, జూన్ 4: సూయజ్ కాలువ ద్వారా నౌకా ప్రయాణాలు నేటి నుంచి ప్రారంభిస్తున్నట్లు, ఈ కాలువను 1967 లో మూసివేశారు.

ఈ కాలువను తిరిగి తెరవడంలో [illegible] ఈజిప్టు [illegible] యుద్ధం, ప్రధానంగా మన దేశం చేసిన సహాయాలు చాలా జరుగుతాయి దేశ ఆదాయం, తూర్పు ఆఫ్రికా దేశాలతో వ్యాపారంలో పోటీ ఎదుర్కొనడంలో భారతదేశం పట్టిన మరి కొంత మేలు కాగలదా, లేదా అనేది. ఈ వ్యాపారం భారత దేశానికి చాలా ముఖ్యమైనది. ఎందుకనగా ఈ వ్యాపారం ఎగుమతి దిగుమతి, పోటీలను [illegible] పెంపొందిస్తుంది.

సూయజ్ కాలువను మూసివేసిన తర్వాత [illegible] వాణిజ్యం [illegible] ఇబ్బందులు [illegible] ఇప్పుడు సూయజ్ కాలువ తెరవడం వల్ల [illegible] వ్యాపారంలో [illegible] ఉంటుంది.

[illegible] సూయజ్ కాలువ [illegible] ప్రయాణం [illegible] 10 [illegible] 12 [illegible] 2 [illegible] ఉపయోగపడుతుంది. [illegible] పనులు ఎంతో [illegible] పోటీగా ఉంది.

[illegible] ప్రధాన వ్యాపారాలు [illegible]. అయితే ఈ రోజుకి మన దేశంలో [illegible] పోటీ [illegible] వ్యాపారం సాగుతోంది. [illegible] సూయజ్ కాలువ తెరవడం [illegible] వ్యాపారంలో [illegible] ఉంటుంది.

[illegible] సూయజ్ కాలువ [illegible] ప్రయాణం [illegible] ఇప్పుడు [illegible] ఇబ్బందులు [illegible] ఇప్పుడు

పరుపొంకలో 92 ఇండ్లు దగ్ధం

[illegible], జూన్ 4: ప్రతిపాదు [illegible] గ్రామంలో ఇటీవల [illegible] మొత్తమ్మ [illegible] ప్రకారం [illegible] 92 ఇండ్లు బూడిదయినాయి. [illegible] 139 కుటుంబాలవారు [illegible]. (స్వ.ని.)

తెలంగాణా సిబ్బంది నాయకుల విమర్శ

హైదరాబాద్, జూన్ 4: తెలంగాణా ఎన్. టి. ఆర్. ఎంప్లాయిస్ కార్యదర్శి శ్రీ బి. స్వామినాథం ఒక ప్రకటనలో కొత్త పే స్కేళ్ళు తెలంగాణా సిబ్బందికి లాభదాయకం కావని పేర్కొన్నారు. 1973 జనవరినుంచి అమలుచేసి వుండవలసిందని సూచించారు. కేంద్రము, కేరళ ఒరిస్సా రాష్ట్రాల కన్నా వేతనం రు. 196 నిర్ణయించినా మన ప్రభుత్వం రు. 165 మాత్రం నిర్ణయించటం అసంతృప్తి కలిగిస్తోందని విమర్శించారు. సెలెక్షన్ గ్రేడ్‌ను నవరించిన వేతనాల గరిష్ఠ స్థాయిలో కల వడం అధిక సంఖ్యాకులకు ప్రయోజనకరం కాదని తెలిపారు. కేంద్ర సిబ్బంది కన్నున్న కరువుభత్యం తమకుకూడా ఇవ్వాలన్న కోర్కెనుంచి వారివృష్టిని మళ్లించడానికే ప్రభుత్వం కరువుభత్యం విలీనంచేసిన స్కేళ్ళను అమలు పరచిందని వివరించారు.

తెలంగాణ నాలుగవ తరగతి సిబ్బంది కేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీ బి. కోటయ్య కూడా ఇట్టి ప్రకటనే విడుదల చేశారు.

అమలాపురం లైన్స్‌క్లబ్ ఆదర్శసేవ

అమలాపురం, జూన్ 4: మూగ, చెవిటి వారి సహకార్థం అమలాపురం లైన్స్ క్లబ్‌వారు ఏనిమిది వైద్య సహాయ కేంద్రాన్ని నెలకొల్పారు. శ్రీ ఎస్. రుద్రసుందరం శనివారం నిర్వహణకు తోడ్పడ్డారు. 84 మందిని పరీక్ష చేశారు. ఆగస్టులో యిదే విధమైన శిబిరాన్ని భారీ ఎత్తున నిర్వహించదలచారు.

హోమియోపతి

హోమియోపతికై ద్విదవిధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు:— ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ, (సెకండ్‌ఫ్లోర్) 3/186, మఖంజీ రోడ్, సుల్తాన్ — 600002.

కావలెను

10th Passed or Failed

విద్యార్థులకోసం రేడియోమెకానిక్ శిక్షణకు సంబంధించి కర్నూలులోని రేడియోమెకానిక్ కోర్సులో చేరుటకు ఆసక్తి గల విద్యార్థులు కోర్సు ఒకటుగున్నది. ప్రాస్పెక్టస్‌కొరకు L.E.C. చేయు ఎడ్రెసు. N.Mastan Rao, Principal, L.R.E.College Govt.Licenced) Arundel pet, 1st line, Guntur-2.

రేడియో వైరింగ్

రేడియో పర్టిసిటేట్ కోర్సుకు 10 వ తరగతి, మెట్రిక్ పాసు అయిన వారినుండి తరభాగ్యులు కోరబడుచున్నది. కోర్సు పూర్తి చేసినవారికి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే సర్టిఫికెట్లు ఇవ్వబడును. ప్రాస్పెక్టస్ కొరకు 25 పై. స్టాంపులు జతపరచవలెను.

Jawahar Electronic Television Institute, Recognised by Govt. A P., Near Super Bazaar, Vijayawada-2.

గుంటూరులో జూన్ 6న సైకిల్‌రిక్షా బంద్

గుంటూరు, జూన్ 3: గుంటూరు పట్టణంలో సైకిల్‌రిక్షాలు ఎక్కువగా తిరుగుతున్నాయని, ఆ రిక్షాలను నిలుపుదల చేయించవలసిందిగా అధికారులను కోరినా ప్రయోజనం కలుగలేదని, అందువల్ల జూన్ 6వ తేదీన సైకిల్‌రిక్షాలను నిలిపివేసి గుంటూరు సిటీ సైకిల్ రిక్షా యజమానుల సంఘం నారుదీర్మానించింది. సైకిళ్ళరిక్షా ట్రాన్సపోర్టు వెంటనే జరగాలని కోరారు. సైకిళ్ళ రిక్షా అద్దె రోజు ఒకటికి నాలుగు రూపాయలకు పెంచుటకు జూన్ 10వ తేదీ నుంచి సమ్మె చేయబూనికి నిర్ణయించారు.

వివాహం

కొయ్యలగూడెం, జూన్ 3: కొయ్యలగూడెం వాస్తవ్యులు శ్రీమతి టి. అలివేలు మంగాయమ్మ కుమార్తె చి. డాక్టర్ తానికి రోకమాన్య బాలగంగాధరతిలక్‌కు భీమవరం తాలూకా అర్తమూరులో దానకి ఆదివారాయణ కుమార్తె చి. సునందకు వివాహం జరిగింది. ఊరేగిన సంఘ నాయకులు, పెద్దక బదినగాయకుల సంఘ నాయకులు ఉండి విద్యాధికవర్గం ఎం. ఎల్. ఏ. శ్రీ కుండబోయిన వేరయ్య ఇంకా అనేకమంది బంధు మిత్రులు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

పార్టీ రహిత ప్రజాస్వామ్యం వట్టి బూటకం: గుంటూరులో శ్రీ భూపేష్ విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జూన్ 4: పార్టీరహిత ప్రజాస్వామ్యం నెలకొల్పుతానని శ్రీ జయప్రకాశ్ చేస్తున్న ప్రచారం పట్టి బూటకమని, అయిన మొదలుపెట్టిన జె. పి. అద్వాని, వాజపాయ్, స్వాలియర్ రాజమాత, మొరార్జీ, దేశాయ్, చరణ్‌సింగ్, లిజాయట్నాయక్ మత తత్వ అభివృద్ధి నిరోధక వర్గాలు వారేనని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు శ్రీ భూపేష్ గుప్త నేడు గుంటూరు గాంధీ సెంటర్లో జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో ఏ వ్యక్తిపార్టీలే సమస్యలను పరిష్కరించలేవని, నాటి ప్రజాస్వామిక శక్తులు ఏకమై, నవీన్ పరిక నమూన కార్యక్రమం రూపొందించి, కార్మిక కర్షక విద్యార్థి వీడిత వర్గాలను కూడగట్టుకొని అభ్యుదయ పథంలో దేశ్ కృషి కొనసాగించడం ఒక్కటే నేటి కాంగ్రెస్ పాలనకు ప్రత్యామ్నాయమని అయిన కొక్కి చెప్పారు.

నవ్రైట్ ఉద్యమాన్ని అయిన ఖండిస్తూ మరికల పంటి యువకులు బలిఅయిపోవాన్ని అయిన విమర్శిస్తూ, భూస్వాములను, వ్యక్తులను హత్య చెయ్యడం వల్ల ప్రయోజనం లేదని, దుష్ట వ్యవస్థను అమూలాగ్రం సంస్కరించడం ముఖ్యమని శ్రీ గుప్త పేర్కొన్నారు.

శ్రీ జి. వి. కృష్ణారావు స్వాగతం తో ప్రారంభమైన ఈ సభకు శాసన పరిషత్తు సభ్యుడు శ్రీ కడియాల నాగయ్య అధ్యక్షత వహించారు.

నియంత్రాం ప్రజలు అమెరికా సామ్రాజ్యవాదుల పై సాధించిన విజయానికి శ్రీ భూపేష్‌గుప్త జోహార్లు అర్పించారు.

కాంగ్రెస్ అభ్యర్థులకు నిధానాలను బహిరంగపరచడం, కాంగ్రెస్ ప్రజాస్వామికేతర విధానాలను ప్రతిఘటించడం కమ్యూనిస్టు పార్టీ విధానమని హర్షధ్వానాల మధ్య శ్రీ భూపేష్ గుప్త ప్రకటించారు. భూతల కమ్యూనిస్టు పార్టీ నాయకులను విమర్శించడం కోసం ఆయన రాష్ట్రంలో పర్యటిస్తున్నారు.

మంత్రులకు పార్టీ పనులు: జనసంఘ నాయకుని విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 4: లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలకోసం మంత్రులను, అధికారులను అధ్యక్షులను నిర్వాహకులుగా నియమించడాన్ని రాష్ట్ర జనసంఘం కార్యదర్శి శ్రీ బంగారు లక్ష్మణ్ నిరసించారు.

ఇది అధికార దోపిడీనువూర్తిగా దుర్వినియోగం చేయడమేనని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. పరి నియామకం పార్టీకి నిధుల వసూలుకోసమేగాక, అధికార యంత్రాంగాన్ని పార్టీ అవసరాల కోసం వాడుకోవడానికేనని ఆయనఅన్నారు.

పార్టీకి ప్రభుత్వానికి వేరా తేకుండా స్వయమాలాలు నడిస్తే ప్రజలకు ప్రజాస్వామ్యం ప్రభుత్వాలపై విశ్వాసం నశిస్తుందని, మంత్రులు శ్రమ ఎరగని పార్టీ పనులలో నిమగ్నులయిపోతే దైనందిన పాలన ఎలాగు సాగిగుందని ఆయన అడిగారు. మంత్రివర్గం రాజీనామా చేసిగాని ఎన్నికల పని చేపట్టరాదని ఆయన కోరారు.

కాకినాడలో దొంగతనం

కాకినాడ, జూన్ 4— భూసంస్కరణల తహసిల్దార్ శ్రీ ఏ. ఎస్. ప్రకాశరావు ఇంట మే 31 రాత్రి దొంగతనం జరిగింది. 23 సవరనల బంగారు ఆభరణాలు ఎత్తుకుపోయారు. అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ డి. వి. సుబ్బారెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. నాగభూషణరావుతోగూడ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ జె. నిరంజనరావు దర్యాప్తు సాగిస్తున్నారు.

తూర్పు గోదావరి జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలకు లాభదాయకం యూనియన్‌కు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుగారు కాకినాడలో ప్రారంభోత్సవం చేసినప్పుడు తీసిన ఈ చిత్రంలో శ్రీయుతులు హేమాద్రి, శ్రీ బి. వి. పిండిరంగారావు (సంఘం అధికారులు) గార్లను కూడా చూడవచ్చు.

కర్నూల్ లో స్త్రీలపాలిటెక్నిక్, ఆదోనిలో కాలేజీకై విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, జూన్ 4: కర్నూలులో స్త్రీల పాలిటెక్నిక్, ఆదోనిలో స్త్రీలకళాశాల నిర్వాహణ చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, వితరణశీలురు ముందుకు రావాలని రాష్ట్ర సంఘ సంక్షేమ సలహాసంఘం సభ్యురాలు శ్రీమతి పి. ముంతరాదేవి ఒక పత్రికా సమావేశంలో విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో ఇలాంటి ప్రయోజనకార్యాలకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అనేకంతగా గ్రాంటు రూపంలో నిధులు సమకూర్చగల దన్న ఆశాభావం అవి వెల్లడించారు.

ప్రశంసనీయమైన సేవ చేస్తూ పేరు ప్రఖ్యాతులు గడించిన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే వంటి వారికి అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో ప్రత్యేక అవార్డులు ఇవ్వడం బాగుంటుందని ఆమె అన్నారు. ఈ రాష్ట్రానికి చెందిన శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్, శ్రీమతి అక్కిరాజు భువనమయ్య, శ్రీమతి కడవ రామసుబ్బమ్మ వంటి వారిని కూడా గౌరవించాలన్నారు.

కేవలం బలహీనవర్గాల, హరిజనుల స్థితిగతులు బాగుపరచేందుకు ప్రణాళిక మొదటి సంవత్సరంలో 2 లక్షల 35 వేల రూపాయలు స్త్రీ సంక్షేమ సంఘాలకు కేటాయించడం జరిగిందని, ఇందులో అన్నా 95 వేల రూపాయలు 101 సంస్థలకు పంచడమైందని, మరికొన్ని సంస్థలకు సహాయం అందించవలసిందిగా సిఫార్సు చేయడం జరిగిందని ఆమె అన్నారు.

సెంపులో నిర్వహించే 27 శిక్షణాలు ఒక్కొక్కదానికి రు. 3 చొప్పున మంజూరైందని ఆమె అన్నారు.

1975—76 లో జాలవాడిలు, స్త్రీ శిశు సంరక్షణాలయాలకు సంబంధించిన స్వల్పకాల శిక్షణకు, వాతాశిశుపోషణ కార్యక్రమాలకుగాను 2 లక్షల 85 వేలు కేటాయించడమైందని ఆమె అన్నారు. ఇది అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రోత్సహించేందుకు అర్థిక సహాయం ఇస్తుందని ఆయన అన్నారు.

మంత్రులను మరపించినమంత్రి!

విశాఖపట్నం, జూన్ 4:

మంత్రులు పర్యటనలకి వచ్చినప్పుడు ప్రతీచోట వ్యక్తులు, సంస్థలూ, వినతి పత్రాలు సమర్పిస్తూ పుండరం అనేది సాధారణ విషయం అలాగే వినతి పత్రాలను అందుకున్న తక్షణం దాన్ని సంబంధిత పున్న తన కార్యదర్శి చేతికి అందించి "మీరు కోరిన విషయాలు తప్పక పరిశీలించగలం" అని మంత్రి చెప్పడం కూడా సర్వసాధారణ విషయం.

కాని, విశాఖపట్నం విచ్చేసిన కేంద్ర పరిశ్రమల, పౌర సరఫరాల మంత్రి శ్రీ టి. ఎ. పాయ ప్రజలకి తెలిసిన మంత్రులు అందరినీ మరపించారు. విశాఖ వినియోగదారుల సంఘంవారు పాలగు రోజులు క్రిందు చేసిన వినతి పత్రం నేలికి అందిచగానేథే ఆయన అందుకొని, "శ్రీకారమంటే— చిత్తగించవలెను" దాన్ని శ్రద్ధగా తాను చదువుకొని, తరువాత అందులోని ప్రతి ఒక్కవిషయం గురించి చర్చించడానికి పూనుకున్నారు. విశాఖ వినియోగదారుల సంఘ కార్యదర్శి శ్రీ నరసింహ కుమార్ అడిగిన అనేక ప్రశ్నలకి శ్రీ పాయ్ సమాధానాలు ఇస్తూ, తన అభిప్రాయాలనూ, ప్రభుత్వ నిధానాలను వివరించి చెప్పారు. ప్రజా సమస్యల పట్ల వారికి వున్న అనాక్తి, శ్రద్ధ, చిత్తశుద్ధి అక్కడవున్న వారికి ముగ్ధులను చేసింది.

స్త్రీలకి ప్రభుత్వాధికారాలు

బొంగు తూకాలూ, కొలతలూ పట్టే నిఘా కార్యక్రమం స్త్రీల సంఘాలకి అప్పచెప్పడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రి శ్రీ పాయ వినియోగదారుల సంఘానికి తెలియచేశారు. ఇలా అప్పచెప్పేముందు ఆ స్త్రీల సంఘాలకి పట్టు బడ్డదైన అధికారాలు కూడా అప్పచెప్పగలమని శ్రీ పాయ అన్నారు. (స్వ.వి)

కంటి శస్త్రచికిత్సకు ప్రత్యేక సాధనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్4: గ్రామీణ ప్రాంతాలలో కంటి శస్త్ర చికిత్స చేసేందుకు గాను, స్వాతి సరోజినీదేవి కంటి ఆసుపత్రి ఒక ప్రత్యేక పాథం సమకూర్చుకున్నది. ఈ సాధనం లండన్‌నుంచి వచ్చింది.

సరోజినీదేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సి. జగన్నాథ్ ఈ సాధనం కళ్ళలో శస్త్రముల ఆపరేషన్‌కు ఉపయోగపడుతుందని చెప్పారు. ఆసుపత్రి వారు నిర్వహిస్తున్న సంచార శస్త్ర చికిత్స శిబిరాలలో ఈ ప్రత్యేక సాధనాన్ని వినియోగిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకోసం ఈ సాధనం ఉపయోగించబడుతుంది.

తుని తాలూకా గ్రామాలకు విద్యుత్ సరఫరా

కాకినాడ, జూన్ 4: తుని తాలూకాలో విద్యుత్ సౌకర్యం లేకుండా మిగిలిపోయిన కొన్ని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కలుగజేయవలసిందిగా కోరుతూ ఈనెల సభ్యులు శ్రీమతి విజయలక్ష్మి గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ టి. వెంకటస్వయ్యకు ఒక వినతిపత్రం సమర్పించారు. వెనుకబడిన ప్రాంతాల వారికి విద్యుత్ సౌకర్యం విషయంలో కలుగజేసిన నష్టపోయాలను యీ ప్రాంతం వారికి కూడా కలుగజేయాలని కోరారు.

తూర్పు గోదావరిజిల్లాలో మండపేట ప్రధాని శ్రీ వెంకటస్వయ్య సమక్షించారు. సాగుతున్న పనులను కూడా తెలుసుకున్నారు. ప్రగతి పట్ల సంతృప్తిని వ్యక్తపరచారు.

జిల్లా స్థాయిలో అధికారులకు అనధికారులకు మధ్య సన్నిహిత సంబంధం ఉండవలసిన ఆవశ్యకతను వివరించారు.

జిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. రంగాచారి, పార్లమెంటు సభ్యుడు శ్రీ రాయసంజీవరావు, సూపరింటెండెంటు ఇంజనీరు శ్రీ టి. ఎస్. నరసింహయ్యలు సమక్షంలో సమావేశం జరిగింది. (స్వ.వి.)

తూర్పు గోదావరి శరీర సౌష్ఠవ పోటీలు

కాకినాడ, జూన్ 4: కాకినాడ వై. డబ్ల్యు. మెన్ క్లబ్‌వారు తూర్పు గోదావరి జిల్లా శరీర సౌష్ఠవ పోటీలు నిర్వహించారు. ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ డి. నరసింహారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. సుమతి ప్రదానం చేశారు. శ్రీ పి. ఎస్. వర్మ (కాకినాడ) మిస్టర్ తూర్పు గోదావరిగా ఎన్నికయారు. ఆటో గ్రూపులో టి. సుబ్బారావు పి. ఎస్. వర్మ, వి. రామనాయకులుకు మొదటి స్థానాలు లభించాయి. (స్వ.వి.)

పంపిణీ లోపమే ఎరువుల నిల్వల పెరుగుదలకు కారణం

నిజామాబాద్, జూన్ 4: దేశంలో ఎరువుల నిల్వలు పేరుకు పోతున్న దృష్ట్యా వాటి ధరలు పంపులు అవు చేయాలంటూ మంత్రి మదాంతరావు చేస్తున్న ప్రయత్నాలపై పార్టీ పెంటు సభ్యుడు శ్రీ యం. రామగోపాల్‌రెడ్డి ఎరువుల పంపిణీలో కొన్ని లోపాలు అయిన దృష్టికి తెస్తూ ఒక లేఖ వ్రాశారు.

ఎరువుల నిల్వలు పేరుకు పోతుండటానికి పంపిణీలో ఉన్న లోపమే కారణమని ఆయన ఆ లేఖలో తెలియజేశారు. ప్రస్తుతం సభ్యత ప్రకారం పిన్న రైతుల ఎరువుల అవసరాలు ఎంతో ఎక్కువగా వారికి మూటలో నాలుగోవంతో సగమో ఇస్తున్నారు, మూడో వంతు పెద్ద పంచలోని ఎరువు నాణ్యం గురించి చెప్పడం కష్టమని ఆయన అన్నారు. రైతులు కోరినప్పుడు డీలరు నుంచి కాని, ప్రభుత్వ గోదాము నుంచి కాని వారికి ఎరువులు నిండు మూటలుగా ఇస్తే బాగు ఉంది అని మంత్రిగారి శ్రీ రెడ్డి సలహా ఇచ్చారు. పంపిణీలో ఈ మార్పు చేస్తే ఎరువులు ఎక్కువ ఖర్చు కావడమే గాక, భూసారి తగు ప్రమాణంలో ఎరువులు వాడినందు వల్ల ఆహారోత్పత్తి ఎక్కువ కాగలదని ఆయన తెలియజేశారు.

ప్రస్తుతి పంపిణీ విధానంలో ఎరువులు భద్రములు అనుసంధ లభించడం లేదని ఒక పంట నిల్వ ఉన్న ఎరువులు గోదాములో ఒంటే, మరో పంట పంట దిగుబడి తగ్గిపోవడం, పెట్టుబడికి లభిన పరుమానం లేకపోవడం, పన్నీలు పెరిగిపోవడం, నిల్వ వున్న ఎరువులు చెడిపోవడం వంటివి సంభవిస్తున్నాయని ఆయన తన లేఖలో తెలియచేశారు.

తమ సూచన అమలు జరిపితే ఎరువుల నిల్వలు తరిగి పోవడమే గాక, మరింత కాలం దిగుమతులు కొనసాగించాల్సి రాగలదని ఆయన అన్నారు.

దేశంలో ఉన్న ఎరువుల నిల్వలు దేశపరాలకు చాలని స్వాదుభవం వల్ల నమ్మకంగా చెప్పగలమని ఆయన మంత్రికి తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో కూడా విషయం ప్రస్తావించగలమని ఆయన అన్నారు.

గుంటూరులో ప్రముఖులకు అభినందనలు

గుంటూరు, జూన్ 4: హైదరాబాద్‌లో ప్రపంచ తెలుగు మహాసభలలో సన్మానం పొందిన శ్రీయుతులు జంధ్యాల పాపయ్యశాస్త్రి (కరుణశ్రీ) బొమ్మకంటి సుబ్బారావు, జి. వి. పున్నయ్యశాస్త్రి, డా. సి. సాంబశివరావు, పి. ఎస్. ఎస్. పట్నాయక్, ఉమ్మలమడక మాధవరామకృష్ణులను గుంటూరు పట్టణములో ప్రత్యేకంగా సభ ఏర్పాటు చేసి అభినందించారు. టాంటర్‌నేషనల్ క్లబ్ వారు యీ అభినందన సభ ఏర్పాటు చేశారు.

సభకు శ్రీ ఆర్. వి. ఎస్. సుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. ఎస్. మూర్తి స్వాగతం చెప్పారు. శ్రీ వి. ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. క్లబ్ తరుపున మొమెంటోలను అందచేశారు.

సన్మానితులలో శ్రీమతి కొందాపార్వతి దేవి సభకు హాజరుకాలేకపోయారు.

శ్రీ జె. వి. ఎస్. ప్రసాద్ సందేశమును చదివి వినిపించారు.

కొమర్లపాడులో ఘోర అగ్ని ప్రమాదం

తాళ్ళూరు, జూన్ 4: తాళ్ళూరు మండలపరిధి సమితి ప్రాంతంలోని కొత్తపల్లి శివారు కొమ్మనపుడు గ్రామంలో గుడిసెల అగ్ని ప్రమాదం సంభవించింది. అప్పటి ఉదయం పరశురామప్రీతి అయినాయి. తాళ్ళూరు సమితి అభివృద్ధి అధికారి శ్రీ మేదరిమెట్ల దేవప్రసాద్ బి. డి. ఒ. ఆ గ్రామాన్ని సందర్శించి ప్రజలను పరామర్శించారు. రాళ్ళూరు, ముండ్లమూరు, శివరామపురం, మాధవపురం, నాగంపాలెం పాలెం గ్రామాలలో పర్యటించి రెండు పుట్ల ధాన్యమును ప్రోగుచేసి అగ్ని బాధితులకు అందజేశారు. సమితిలోని రామంత పూడి గ్రామములో 30 పాకలు, 11 కొట్టములు అగ్ని ప్రమాదానికి గురయాయి. అక్కడి అగ్ని బాధితులను కూడా సమితి అధ్యక్షులు అధికారులు పరామర్శించారు.

మంత్రి శ్రీ లక్ష్మణదాస్‌పై కుట్ర: మరికొన్ని వివరాలు

విశాఖపట్నం, జూన్ 4: సంచారజాతి రాజ్య శాఖ మంత్రి శ్రీ లంకలపల్లి లక్ష్మణదాసు హత్యకై శ్రీకాకుళంలో జరిగిన కుట్ర గురించి శ్రీ లక్ష్మణదాసు తెలిపిన మరికొన్ని వివరాలు ఇవి:

కొన్ని వివరాలు 3—6—75 తేదీ ఆంధ్రపత్రికలో ప్రచురించబడ్డాయి)

"శ్రీకాకుళంలో ఈ సభ్య కొంపలు సరిచెయ్యకొని మేం వస్తున్నాంలో మీకు ఆసుపత్రిలో ప్రమాదం, ఒక ఎత్తిరిల్లే అవకాశంలేదని, ప్రచారం చేయడానికి పూనుకున్నారు. వారి అభిమానులు కొందరు ఆ దుష్ప్రచారాన్ని నిజ ఇటుంటే తప్పుడు ప్రచారం చేయడం తగదని, "నాకు లేదని చెబితే, ఒక కన్ను పోయింది, ఎడిటి వాళ్ళకి వుందని చెబితే, రెండవ కన్ను పోతుంది" అనే మన పెద్దలు చెప్పిన జ్ఞానం చేరాలని." అన్నారు.

శ్రీ లక్ష్మణదాసు ఇంకా ఇలాఅన్నారు.

"నేను విశాఖ ఆసుపత్రిలో పుండగానే విషప్రయోగంపంటిహత్యాప్రయత్నం సాగించాలని కుట్ర జరిగింది. విశాఖ ఆసుపత్రిలో విషప్రయోగం జరిగిన దాడుల శ్రీకాకుళంలోవారు ఎవరూ జైట పడడానికి అవకాశం పుండదని వారి దురాలోచన, కాని ఈ దుష్కార్యానికి నిలు మించబడిన వ్యక్తులు నాకు అభిమానులు అవడంవలన ఈ కుట్ర విషయం నాకు తెలిసింది" అన్నారు. ఈ సందర్భంలో వివరిస్తూ జైటపెట్టడానికి శ్రీ లక్ష్మణదాసు నిరాకరించారు. తనకి తెలిసిన వివరాలన్నీ ముఖ్యమంత్రికి, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కి మాత్రమే తెలియచేస్తున్నానని ఆయన అనారు.

శ్రీ లక్ష్మణదాసు ఈ కుట్ర గురించి విలేఖరులకి వివరిస్తున్నపుడు ఎటువంటి ఉద్రేకానికి లోనుఅవడం కాని, వ్యక్తులను ఎవరినీ దూషించడం కాని జరుగలేదు. ప్రశాంతంగా, చిరునవ్వుతోనంతో అన్ని విషయాలనీ తెలియచేశారు (స్వ.వి.)

తిరుమలలో నాటు బాంబులు: ముగ్గురి అరెస్టు

తిరుమల, జూన్ 4: జనంతోపరం జిల్లా, రాయదుర్గం తాలూకాకు చెందిన కోసిల తిమ్మారెడ్డి, బసిరెడ్డి, జైరామిరెడ్డి, సంకిటిల్లి రామసుబ్బారెడ్డిలను అనుమానాస్పద పరిస్థితులలో సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. బాలకృష్ణ అరెస్టుచేశారు. వారి వద్ద నాటు బాంబులు, స్ప్రింగు కత్తి వారివద్ద ఉన్నాయట. తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర ఆలయ పరిసరంలో ఈ అరెస్టులు జరిగాయి. బాంబులు స్వాధీనం చేసుకున్నారు.

పాలాలలో తమలో తెచ్చిన నాటు బాంబులు ఉన్నాయని వారు దర్యాప్తులో చెప్పినట్లు తెలుస్తున్నది. తమ గ్రామంలో ఉన్న పుటాటా తగాదాలవల్ల ఆత్మరక్షణార్థం ఇవి ఉంచుకుంటున్నామనివారు చెప్పినారట. తిరుపతికి కేవలం దైవదర్శనం కోసం వచ్చామన్నారట.

వారిని జుడిషియల్ నిర్బంధంలో ఉంచారు. సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. నాథాయణ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. (స్వ.ఆ.)

ఎస్ సి సి రికూట్‌మెంటుకు ఎన్నిక

విశాఖపట్నం, జూన్ 4: మహాజన్ సంఘం సిఫారసు మేరకు సంవత్సరం 13 జట్లనుంచి 11 జట్లకు తగ్గిస్తారని, రాష్ట్రంలో 70 వేలమంది 60 వేలకు తగ్గిస్తారని రాష్ట్ర ఎన్. సి. సి. డైరెక్టరు కమాండర్ ఆర్. కె. సుమంత్ చెప్పారు.

ఇకనుంచి ఎన్నికయిన ఎన్. సి. సి.లోకి తీసుకుంటారన్నారు.

ఈ సంవత్సరం ఎన్. సి. సి. బడ్జెట్ రు. 1.1 కోట్లు అని చెప్పారు.

గుంటూరులో ముఖ్యమంత్రి పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జూన్ 4: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు జూన్ 10 వ తేదీ ఉదయం తెనాలిలో కాంగ్రెసు శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తారు. 10 వ తేదీ మధ్యాహ్నం గుంటూరువచ్చి ఆంధ్ర ప్రావిన్షియల్ విద్యుత్పత్తి, పంపిణీ సంఘం రజతోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తారు గుంటూరు పట్టణంలోని పలు కార్యక్రమాలలో పాల్గొని రాత్రి తిరిగి ప్రాంతాలకి వెడతారు. ముఖ్యమంత్రి పర్యటన జరుగుతుందని కాబోయే జిల్లా కలెక్టరు శ్రీ కె. ఎస్. జవహర్ తెలిపారు.

సుంటూరులో బేబుల్ టెన్నిస్ పోటీలు

గుంటూరు, జూన్ 4: పి. వి. ఆర్. బంగారం కప్పు టేబుల్ టెన్నిస్ మూడవ పోటీలు ఈనెల 27 నుంచి 29 వరకు జరుగుతాయి. దేశంలోని ప్రముఖ క్రీడాకారులు ఈ పోటీలకు హాజరు కాగలరని భావిస్తున్నారు.

పోటీలో పాల్గొన దలచినవారుగుంటూరు టుబాకో కాలనీలో గల అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ పి. గోపాలకృష్ణ అడ్రసుకు ఎంట్రీలను పంపవచ్చు.

పెదప్రోలు పరిసరాలలో గట్టి పోలీసు బందోబస్తు

విజయవాడ, జూన్ 4:

కృష్ణాజిల్లా పెదప్రోలు తాలూకా పల్లపట్ల సమీపంలో గోదావరి గ్రామంలోని దాని ఎత్తిపథకాలు సంబంధపడుతూ రిజర్వు పోలీసు బెటాలియన్ దళాన్ని పిల్చి పరిసరాలలో లభిస్తున్నారు. కొందరు యువకులు పత్రికలలోగా ప్రచురించి యిచ్చారు. పల్లపట్ల గ్రామం అంతటా గుర్తు అలజడిగా తీసుకున్నారు.

ఎనిమిదిమందిగల మహిళా వర్తకులు పనిచేస్తున్న పథకాలకి వారిని నిర్బంధించి లేపి నట్టివైటు కార్యకలాపాలకు సదిచేల రూపాయలు యివ్వవలసిందిగా కోరారు. గ్రామస్థులను భయపెట్టడానికి బాటుబాంబులు విసిరారట. సత్కలైటు ఉద్యోగానికి డబ్బు ఇవ్వగల పెద్ద పెద్ద భూస్వాముల పేరులు కూడా వారు చెప్పారట.

తాము చిన్న వ్యాపారస్థులమని, చెప్పిరు 800 మాత్రమే వర్తకులు యిచ్చారట.

దాడిచేసిన వారుతమకుతెలిసినవారు కాకపోయినా వారినిగుర్తు పట్టగలమనివర్తకులు పోలీసు వారికి చెప్పారట. మావో వినాదాలు చేస్తూ ఆ బృందంవారు గ్రామంనుంచి దాడితరువాత వెళ్ళారని తెలుస్తున్నది

దాడిదారులు పంచె చొక్కా ధరించారని ఒకరుమాత్రం పాంటు బుషర్టు ధరించారని వర్తకులు చెప్పారు.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కొత్త పాంతాన్ని యిటీవల సందర్శించారు.

సోషలిజం మహత్మ్యం

విజయవాడ, జూన్ 4: "ఎలుటిక్కి గొప్పవాళ్ళు విషయాన్ని పోషలిజం పేరిట మనం అంగీకరించలేము. సహించలేము."

ఈ వ్యాఖ్యలు చేసింది ఎవరోకాదు. కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ టి. ఎ. పాయ ప్రెస్సు క్లబ్ లో సోషలిజం గురించి ప్రస్తావిస్తూ, నేత తేలంలో ఎవరూ కూడా ఎలుటి వాడి గొప్పతనాన్ని అంగీకరించనన్నారు. కాగా "సోషలిజం పేరిట ఎలుటి వ్యక్తి అవుస్తున్నాన్ని గుర్తించడానికి అంగీకరించరు, అవుస్తున్నాన్ని సహించరు" అని అన్నారు.

అంతర్ జిల్లా వాలీబాల్ పోటీలు

మల్లాయపాలెం, జూన్ 4: గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో అంతర్ జిల్లా వాలీబాల్ పోటీలు జూన్ 12 నుంచి 15 వరకు జరుగుతాయి, మల్లాయపాలెం యూత్ అథెలెటిక్ క్లబ్‌వారి ఆధ్వర్యంలో జరుగుతాయి. వెంకట ఆంధ్ర రాష్ట్రంలోని 12 జిల్లాలనుంచి జట్టులు పోటీలో పాల్గొంటాయి. ఎనిరెడ్డి చిన్నబ్రహ్మానందరెడ్డి ప్రభృతులు యీ పోటీలు జరుగుతాయి.

ఇల్లెందు గ్రామపంచాయతీ (ఖమ్మంజిల్లా) టెండరు నోటీసు

ఇల్లెందు గ్రామపంచాయితీ కార్యనిర్వహణాధికారిచే తేది. 16 6—75 సాయంత్రము 3 గంటలవరకు యీ దిగువ పేర్కొనబడిన పనుల చ

పూర్తికాని పనులన్నీ నాలుగు ఏళ్లలో పూర్తి

హైదరాబాదు, జూన్ 4: కొంతవరకు జరిగి, పూర్తి కాకుండా మిగిలి పోయిన పనులన్నీ దశలవారీగా నాలుగేళ్లలో పూర్తి చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న గూడూరు పంచాయతీ సమితి సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

సమగ్ర పథకంగా సామగ్ర ప్రాజెక్టుకు అంకుష్ఠాపన జరగగలదన్నారు.

రిక్రూట్‌మెంట్స్ పాలసీ ప్రకారం 10 రిక్రూట్‌లను రజక కుటుంబానికి రు. 350 పంతున, వాయీ బ్రాహ్మణ కుటుంబానికి రు. 330 పంతున ఋణాలను ముఖ్యమంత్రి అందజేశారు.

గూడూరు సమితి అధ్యక్షుడు శ్రీ పి. సి. ఆర్. గోపాలరెడ్డి స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రితో పాటు విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు, పైనాన్స్ అండ్ రెవిన్యూ శాఖామంత్రి శ్రీ అనెం వెంకటరెడ్డి, మధ్యతరహా నీటివనరుల శాఖ మంత్రి శ్రీ పి. కృష్ణమూర్తి నాయుడు, మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ వల్లా నుబ్బారాయుడు, నెల్లూరు పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అనెం భక్తవత్సలరెడ్డి, కలెక్టరు శ్రీ యు. కె. కె. పలువురు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్‌హాలు : రు. 2 లక్షలు సహాయం

గూడూరులో టవున్ హాలు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రు. 2 లక్షలు సహాయం అందించగలదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హామీ ఇస్తూ, ఈ హాలు నిమిత్తం సేకరించిన విరాళాలమొత్తం రు. 4లక్షలతో నిర్మాణాన్ని జరపవలసినదిగా నిర్మాణ పనులకి సలహా ఇచ్చారు.

శ్రీ వెంగళరావు నిన్న గూడూరులో శ్రీ దువ్వూరు నారాయణరెడ్డి టవున్‌హాల్‌కు అంకుష్ఠాపన చేస్తూ పై విధంగా చెప్పారు. శ్రీ శ్యామసుందరరెడ్డి అధ్యక్షుడుగా రోటరీ క్లబ్ సభ్యులతో యీ హాలు నిర్మాణ సంఘం ఏర్పడింది. శ్రీ డి. ఎస్. రెడ్డి ట్రస్టు తరఫున శ్రీ శ్యామసుందరరెడ్డి రు. 1,10,000 విరాళం ఇచ్చారు.

సభకు శాసనసభ సభాపతి శ్రీ రేబాల దశరథరామిరెడ్డి అధ్యక్షత వహించగా, గూడూరులో సాంఘిక, సాంస్కృతిక కార్యకలాపాల నిర్వహణకు టవున్‌హాలు అవసరమన్నారు. రాపూర్‌లో జూనియర్ కాలేజి, గూడూరులో స్త్రీల జూనియర్ కాలేజ ప్రారంభించే విషయాన్ని పరిశీలించవలసినదిగా కూడా కోరారు. టవున్‌హాల్ నిర్మాణం ఆరు నెలలో పూర్తి కాగలదని సంఘ అధ్యక్షులు తెలిపారు. (స్వ.వి)

నన్ను తొలగిస్తే సమస్యలు పోతాయా? ప్రధాని ప్రశ్న

బరోడా, జూన్ 4: "నన్ను పదవినుంచి తొలగించినంత మాత్రాన నిరుద్యోగం వంటి సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయి?" అని శ్రీమతి ఇందిరాగాంధి ఈ నగరంలోని పద్రా వద్ద జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రశ్నించారు.

తాను పదవినుంచి తప్పించబడ్డ రోజే ప్రజలు ఖాళీ పళ్ళాలు పట్టుకుని నిరసన తెలిపారనీ, దానిని కోరుకున్న వారు ప్రతిపక్షంలోనే చాలామంది ఉన్నారనీ సభ్యుల హర్షధ్వానాల మధ్య ఆమె ఘాటుగా అన్నారు.

ప్రతిపక్షాలను శ్రీమతి గాంధి విమర్శిస్తూ, తనని పదవినుంచి తొలగించడానికి ప్రయత్నించి అని తమ శక్తిని వృథా చేసుకుంటున్నాయనీ, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు ఏవీ వాటికి లేవనీ అన్నారు.

కొట్టాయం, జూన్ 4: శుక్రవారం 11 కి.మీ. మేరకు దూరాన వున్న అడిమాలి పట్టణంలో మొన్న పోలీసులు లాఠీఛార్జి జరపగా సుమారు 25 మంది గాయపడ్డారు.

బీహార్లు సంఘటనలో 15 మంది తీవ్రవాదుల మృతి

పాట్నా, జూన్ 4: పాట్నా జిల్లా పసౌర్ది వద్ద నిన్న జరిగిన సాయుధ సంఘర్షణలో 15 మంది తీవ్రవాదులు మరణించారు. మరి ఇద్దరు గాయపడి పోలీసుల చేతికి చిక్కారు.

కాని 17 మంది తీవ్రవాదులు మరణించారని అనధికార వర్తలు తెలుపుతున్నవి.

ఈ ఘర్షణలో ఇద్దరు పి. ఆర్. పి. జవాన్లు, ఒక అధికారి తీవ్రంగా గాయపడ్డారు. వారిని పాట్నా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రాంతంలో ఎంత మందిని అరెస్టు చేసినదీ వివరాలు తెలియలేదు.

బసాఢ్‌హాల్ ఇద్దరు డి. ఐ. జి. లు ఎస్. పి., జిల్లా మేజిస్ట్రేట్‌లు మరాం పెట్టారు.

నక్సలైట్లు విరివిగా వున్న పాట్నా, భోజ్‌పూర్ జిల్లాలలోని ప్రాంతాలను శ్రీ బాలేశ్వర్‌రామ్ నాయకత్వాన 15 మంది కానిస్టేబుళ్ళు గల ప్రతినిధి వర్గాన్ని పంపుతున్నామని, వీరు అక్కడి పరిస్థితిని పరిశీలించి సాంఘిక, ఆర్థిక అభివృద్ధి, కార్యక్రమాలకు తగు సిఫారసులు చేస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ జగన్నాథ్‌మిశ్రా నేడు ప్రకటించారు.

ఈ ప్రతినిధివర్గం జగదీస్ పూర్ ప్రాంతానికి కూడా వెళ్లి భూస్వాములు తగులబెట్టిన 26 హరిజన కుటుంబాల గృహాలను పరిశీలించగలదని కూడా ఆయన చెప్పారు. ఈ దహనకాండలో ఒక తీవ్రవాది మరణించినట్లు తెలుస్తున్నది.

—:o:—

విజయవాడ సిటీ కాంగ్రెసు సభ

విజయవాడ, జూన్ 4: సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 11 వ వర్ధంతి సభ ఉపాధ్యక్షులు శ్రీ పట్టా కోటి సూర్యప్రకాశరావు అధ్యక్షతన జరిగింది. నెహ్రూ చిత్రపటానికి పూలదండ కార్యక్రమాలు జరిగినాయి.

దేశ సౌభాగ్యానికి, సుస్థిరతకు, ప్రధాన మంత్రిగా దేశానికి చేసిన సేవలను గురించి శ్రీయుతులు వై. వి. రామారావు, ఉప్పులూరి పుల్లయ్యశర్మ, యస్. వి. రామారావు మహమ్మద్ యాసిన్ ప్రభృతులు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ చింతపల్లి రామచంద్రరావు వందన సమర్పణ చేశారు.

ఆంధ్రప్రదేశ్ సైనికుల—నావికుల—వైమానికుల బోర్డు సమావేశం హైదరాబాదులో రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య అధ్యక్షతన జరిగింది.

ఎన్నికల కార్యక్రమాన్ని మార్చరాదు : గుజరాత్ గవర్నర్‌కు జనతా ఫ్రంట్ విజ్ఞప్తి

అహ్మదాబాదు, జూన్ 4 : గుజరాత్ శాసనసభ ఎన్నికలలో పాల్గొంటున్న అన్ని రాజకీయ పక్షాలను సంప్రదించనిదే ఎన్నికల కార్యక్రమంలో ఏ విధమైన మార్పు రాదని జనతా ఫ్రంట్ గుజరాత్ గవర్నర్ శ్రీ విశ్వనాథన్‌కు విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు జూన్ 6 వ తేదీ నుంచి ఎమ్మెల్ జరుపనున్నట్లు చేసిన బెదరింపు దృష్ట్యా జూన్ 8, 11 తేదీలలో జరుగవలసిన ఈ ఎన్నికలను మూడు రోజుల పాటు నిర్వహించే విధంగా కార్యక్రమంలో మార్పు రావచ్చునని పత్రికలలో వెలువడిన వార్తలను జనతా ఫ్రంట్ ప్రతినిధివర్గం గవర్నర్ దృష్టికి తెచ్చింది. జి. పి. సి. సి. (సంస్థా) అధ్యక్షుడు శ్రీ బాబాభాయ్ పటేల్ నాయకత్వాన ఈ ప్రతినిధివర్గం నిన్న గవర్నర్‌ను కలుసుకున్నది.

ఎన్నికల తేదీలలో మార్పులు చేసేముందు అన్ని రాజకీయపార్టీలను సంప్రదించాలని ప్రతినిధివర్గం పట్టుబట్టిందని జి. పి. సి. సి. (సంస్థా) కార్యదర్శి శ్రీ దినే షా తెల్పారు. (జనతాఫ్రంట్ ఎన్నికల ప్రచారానికి ఈయన అధ్యక్షత వహిస్తున్నారు.)

ప్రతినిధివర్గంలో శ్రీ బాబాభాయ్ పటేల్‌తోపాటు శ్రీ దినేష్ షా, భారతీయ లోక్‌దళ్ గుజరాత్ విభాగం కన్వీనరు శ్రీ ఆర్. కె. అమిన్, జనసంఘ నాయకుడు శ్రీ జయభాయ్ ఠాకర్ కూడా ఉన్నారు.

ఉద్యోగులకు అశోక్ మెహతా విజ్ఞప్తి

గోధ్రా, జూన్ 4: జూన్ 6 వ తేదీ నుంచి జరుపదలచిన సమ్మెను కొన్ని రోజుల పాటు వాయిదా వేయవలసిందిని సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా గుజరాత్ ప్రభుత్వోద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

జనతా ఫ్రంట్ అధికారంలోకి వస్తే ఉద్యోగుల సమస్యలను అది పరిష్కరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

జయప్రకాశ్ కలకత్తాకు రాక

కలకత్తా, జూన్ 4: శ్రీ జయప్రకాష్ నారాయణ్ ఇక్కడికి బొంబాయినుంచి నిన్న రాత్రి వచ్చారు. ఈయన పశ్చిమ బెంగాల్‌లో వారంరోజులు పర్యటిస్తారు.

తమకు వ్యతిరేకంగా ఈ నెల 7 న కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తున్న ప్రదర్శనపై ఆయన వ్యాఖ్యానిస్తూ ఆ విధంగా చేసే హక్కు వారికి ఉన్నదనీ, ఈ విషయంలో వారిపై నాకు కోపం లేదనీ అన్నారు.

విమానాశ్రయంలో శ్రీ జయప్రకాశ్ నవనిర్మాణ సమితి అధ్యక్షుడు శ్రీ ప్రఫుల్ల చంద్రసేన్, సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ ప్రతాపచంద్రమజుందార్, వామపక్షాల నాయకులు స్వాగతం ఇచ్చారు.

భాకరాపేటదగ్గర గంధంచెక్కస్వాధీనం

రంపచోడవరం, జూన్ 4: రాయచోటి వ్యాలీ స్కౌట్స్ (అటవీశాఖ)వారు రేంజి ఆఫీసరు శ్రీ టి. ఆర్. బాబు నాయకత్వాన చిత్తూరు జిల్లా భాకరాపేట సమీపంలోని వంకిరెడ్డివారిపల్లె వద్ద అరటన్ను పైగా శ్రీగంధం చెక్కలను పట్టుబడి స్వాధీనం చేసికొన్నారు. సుమారు రు. 20 వేల విలువగల గంధం చెక్కలు అక్రమముగా రిజర్వు అడవి నుండి పరికి దొంగరవాణా కోసం దాచిపెట్టి తీసుకున్నవి. భూమి లోపల దాచిన గంధం చెక్కలను గురించి రహస్యముగా అందిన సమాచారము ఇట్టి ఎంతో వెదకి భూమిలోపలనుండి బయటికి తీశారు. పై భూమిని సాగుచేయుచున్న వ్యక్తి పరారీలో నున్నాడు. పై దర్యాప్తులో పర్కింగ్ ప్లాన్ ఫారెస్టర్లు శ్రీ కృష్ణుడు, వెంకటరామిరెడ్డి, వెంకటేశ్వర్లు వ్లాయింగ్ స్కౌడుకు చెందిన శ్రీయుతులు రత్నయ్య సుబ్బరాయుడు, బోసన్ తోడ్పడినారు. వీరు నమోదు చేశారు. దర్యాప్తు సాగుతోంది.

—:o:—

తిరుపతిలో యోగ పరిశోధనా సంస్థ

తిరుపతి, జూన్ 4 : పద్మావతి మహిళా కళాశాల కొత్త హాస్టలు భవనంలో యోగ పరిశోధనా సంస్థ ప్రారంభమైంది.

